ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కలీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 14 నవంబరు, 2026 | పేజీలు :08



హైదర్‌పల్లిలో సార్గమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన

2



పేదల ఆశలకు అనుగుణంగా
కాంగ్రెస్ పాలన

- అర్హులైన ప్రతీ కుంటుంబానికి సొంతింటి కల సాకారం చేస్తా
- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ప్రజాపక్షం/తిమ్మాపూర్ : రాష్ట్రంలోని పేద ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్‌ఎండి కాలనీలోని ప్రజాభవన్‌లో తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 172 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలంలో తొలి విడతలో 643 ఇండ్లు మంజూరు చేయగా తాజాగా 172 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ డీఈ శ్రీలత, ఇంచార్జీ ఎంపిడిఓ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ మహేశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు తిరుపతి రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, వివిధ గ్రామాల సర్పంచులు పొన్నాల సంపత్, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి సంధ్య, గోదారి శోభారాణి, పెరుక రవీందర్, ఎన్.చంద్రారెడ్డి, బిల్ల సంతోష్, దుర్గం శ్రీనివాస్, ఎం.స్వరూప, ఎ.రాంకిషన్, పురం శ్వేత, గాండ్ల శ్రీనివాస్, మామిడి మమత, జినుక మారుతి, సూరం స్వప్న, గుంటి లావణ్య తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల హక్కులు, సంక్షేమమే ప్రధాన లక్ష్యం

- రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ
- మహాసభలు భవిష్యత్ కార్యాచరణకు వేదిక కావాలి
- గ్రామీణ విలేకరుల గుర్తింపు, ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డుల కోసం నిరంతర పోరాటం

ప్రజాపక్షం/మంచిర్యాల : జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, ఇళ్ల స్థలాల సాధనే లక్ష్యంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నిరంతరం పనిచేస్తోందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన యూనియన్ మంచిర్యాల జిల్లా ఆత్మీయ మహాసభకు ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామ్ నారాయణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ.భాస్కర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ మహాసభలు కేవలం ఎన్నికల ప్రక్రియకు మాత్రమే పరిమితం కాకుండా, గత మహాసభ నుంచి ఇప్పటివరకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టిన పోరాటాలు, సాధించిన విజయాలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించుకునే వేదికలుగా ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి 75 ఏళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర ఉందని, కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ట్రేడ్ యూనియన్ స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తి నైతిక విలువల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం పనిచేస్తోందని వివరించారు. గ్రామీణ విలేకరులకు పత్రికా యాజమాన్యాలు ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వకుండా, ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పనిచేయించేవని, కనీసం గుర్తింపు కార్డులు ఇవ్వడానికి కూడా నిరాకరించిన పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. అలాంటి సమయంలో గ్రామీణ, మండల, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు గుర్తింపు, అక్రిడిటేషన్ కార్డులు కల్పించేందుకు సంఘం నిరంతరం పోరాటం చేసిందని తెలిపారు. సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిణామాల నేపథ్యంలో జర్నలిస్టులకు నిరంతర శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ఆరోగ్య భద్రత కోసం సంఘం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసే పాత్రికేయులు వాస్తవ సమాచారాన్ని అందించాలని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు పెరుగుతున్న నేపథ్యంలో నిజానిజాలు పరిశీలించి బాధ్యతాయుతంగా వార్తలు రాయాలని సూచించారు. డిసిపి

తరువాయి 2లో...

‘సర్’ విజయవంతానికి తోడ్పాటునందించాలి



5

కలెక్టర్ ఇలా త్రిపాఠి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్



2

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

సంక్షేమమే ప్రధాన లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఎ.భాస్కర్ మాట్లాడుతూ కెమెరా, సెల్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరినీ పాత్రికేయులుగా పరిగణించలేమని, బాధ్యతాయుతంగా వాస్తవాలను సేకరించే వారే నిజమైన జర్నలిస్టులని, ప్రయాణ సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ మహాసభలో ఐజెయు రాష్ట్ర కార్యదర్శులు రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, ఎనగందుల రవీందర్, కేశెట్టి వంశీకృష్ణ, సతీష్, టియుడబ్ల్యుజె మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం, ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు, వివిధ మండలాల పాత్రికేయులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీఓ మహేందర్, వార్డు బిల్ కలెక్టర్ కుమార్, బీఎల్ఓ పొన్నం రజిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం నియామకాల్లో అక్రమాలపై విచారణ జరిపించాలి

- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్



ప్రజాపక్షం/కరీంనగర్ : ఎన్‌హెచ్ఎం ఉద్యోగ నియామకాలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ కు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలోశుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగ నియామకాల్లో నియమాక విభాగం సిబ్బంది ద్వారా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు, మార్కుల మెమోల మార్పులు, మెరిట్ జాబితాలో పేర్లు చేర్చడంపై ఎసిబితో సమగ్ర విచారణ జరిపించి, విచారణ పూర్తయ్యే వరకు నియామకాలను నిలిపివేయలని డిమాండ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని నియామక విభాగానికి సంబంధించిన కొంతమంది సిబ్బంది అభ్యర్థుల విద్యార్హత మార్కుల మెమోలలో మార్పులు చేసి, వాస్తవ మార్కుల కంటే అధికంగా 92శాతం, 93శాతం మార్కులు వచ్చినట్లుగా చూపిస్తూ మెరిట్ జాబితాలో స్థానం కల్పించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కొంతమంది అభ్యర్థుల మార్కుల మెమోలను మార్చడం, నకిలీ మెమోలు తయారు చేయించడం ద్వారా అధిక మెరిట్ వచ్చినట్లుగా చూపించి ఉద్యోగ నియామకాల్లో అక్రమ ప్రయోజనం కల్పించారనే తీవ్రమైన అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ వ్యవహారంలో నియమాక విభాగం సిబ్బంది పాత్రతో పాటు, సంబంధిత అభ్యర్థుల సర్టిఫికెట్ల నిజానిజాలను కూడా నిష్పక్షపాతంగా విచారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆరోపణలపై తెలంగాణ అవినీతి నిరోధక శాఖతో స్వతంత్ర విచారణ జరిపించాలన్నారు. అవసరమైన రికార్డులు, దరఖాస్తులు, మెరిట్ జాబితాలు, సర్టిఫికెట్ల పరిశీలన వివరాలు, సంబంధిత డిజిటల్ రికార్డులను భద్రపర చాలన్నారు. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత పోస్టుల నియామక ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ చంచల మురళి, కాల్వ శ్రీనివాస్, పెనుమళ్ల ఉదయభాస్కర్, నగర సహాయ కార్యదర్శి జువ్వాజి తిరుపతి, వినయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణ నిర్మాణం తొలగింపు

ప్రజావాణి ఫిర్యాదుతో అధికారుల చర్యలు



ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఇటిక్యాల రోడ్డుకు ఎదురుగా ఉన్న ప్రాంతంలో రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాన్ని శుక్రవారం అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదు మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ లీడర్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపల్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు,సిబ్బంది సంయుక్తంగా పాల్గొని రోడ్డు ఆక్రమణను తొలగించారు. ప్రభుత్వ రహదారులు, ప్రజా స్థలాలను ఎవరూ ఆక్రమించరాదని, మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ రహదారులు, స్థలాలను ఆక్రమించే వారిపై తెలంగాణ మున్సిపాలిటీల చట్టం–2019 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

ప్రజాపక్షం/గొల్లపల్లి : అగ్గిమల్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద, జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామానికి చెందిన, ఉప్పులేటి బాబాయ్ ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపల్లి గంగన్న, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, జిల్లా జనరల్ సెక్రటరీ జెల్ల అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి చిర్ర దిలీప్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు సట్ట ఎల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తుల అజయ్, వార్డు సభ్యులు కంకణాల వెంకయ్య, గ్రామ ప్రజలు మార అంజయ్య, దడిగోపులు ఎల్లయ్య,తోకల లచ్చన్న పాల్గొన్నారు.

దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన

- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల రూరల్ మండలం హైదర్‌పల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సార్గమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలందరిపై అమ్మవార్ల కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. హైదర్‌పల్లి గ్రామం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారుకోట చందు, ఉపసర్పంచ్ పర్స వెంకటి,డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, సమింద్ల శ్రీనివాస్, కౌన్సిలర్ కూతురు రాజేష్,మాజీ ఉపసర్పంచ్ గంగాధర్, స్థానిక నాయకులు,గ్రామ ప్రజలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

నేర నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు : ఎస్పి అశోక్ కుమార్

ప్రజాపక్షం/జగిత్యాల : జిల్లాలో నేర నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎస్పి అశోక్ కుమార్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించేలా పనిచేయాలని సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ సమీక్ష సమావేశంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా నమోదైన నేరాలు, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్ల దాఖలు, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల నిర్వహణ, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారుల భద్రత తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో పాటు పక్కా సాక్ష్యాధారాలను సేకరించాలని, పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. వారికి రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రవికుమార్, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, సురేష్ బాబు, శ్రీనివాస్, తిరుపతి, కరుణాకర్, రాజ్‌కుమార్, వేణు, సైదులు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిలర్లకు ఘన సన్మానం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించినందుకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్, 6వ వార్డు కౌన్సిలర్ భాగం సాయి కిరణ్‌లను యాదవ సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొని కౌన్సిలర్లను అభినందించారు. సన్మానించిన వారిలో శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు కూకట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దాసరి పోచమల్లు, ప్రధాన కార్యదర్శి అమ్ముల కుమార్ ,కోశాధికారి జక్కుల జితేందర్, కార్యవర్గ సభ్యులు తంగేళ్ల లక్ష్మణ్ ,గెల్లు సురేష్ ,బైరం సది,తాత రవి,బోయిని లక్ష్మణ్ ,గౌర వాధ్యక్షులు అమ్ముల భూమయ్య, యాదవ కులస్తులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆటస్థలాలు ఏవీ..?

విద్యార్థులకు ఆటలాడే హక్కు లేదా?

- పాఠశాలలు పెరుగుతున్నా క్రీడా మైదానాలు ఉన్నాయా..?
- ఇరుకు భవనాల్లోనే తరగతులు.. ఆటలకు స్థలం కరువా?
- విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం

ప్రజాపక్షం/కోరుట్ల : విద్య అనేది కేవలం పుస్తకాలు, పరీక్షలు, మార్కులకే పరిమితం కాకూడదు. విద్యార్థుల సంపూర్ణ వికాసానికి చదువుతో పాటు ఆటలు, వ్యాయామం, శారీరక శ్రమ కూడా ఎంతో అవసరం. అయితే నేటి విద్యా వ్యవస్థలో పాఠశాలల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, విద్యార్థులకు ఆటలాడేందుకు అవసరమైన క్రీడా మైదానాలు అందుబాటులో ఉన్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా కోరుట్ల పట్టణ ప్రాంతాల్లో కొన్ని పాఠశాలలు ఇరుకైన భవనాల్లో, పరిమిత స్థలాల్లో కొనసాగుతున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తరగతి గదులకే పరిమితమవుతున్న విద్యార్థులకు ఆటలాడే అవకాశం ఎక్కడ?

పాఠశాలలు పెరుగుతున్నాయి.. మైదానాలు తగ్గుతున్నాయా?

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కొత్తగా ఏర్పాటవుతున్నా వాటికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఎంతవరకు దృష్టి సారిస్తున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. కొన్ని చోట్ల ప్రైవేట్ పాఠశాల భవనాల నిర్మాణానికే ప్రాధాన్యత ఇస్తూ ఆటస్థలాలకు తగిన స్థలం కేటాయించడం లేదనే అభిప్రాయాలు ఉన్నాయి. మరి కొన్ని పాఠశాలల్లో అందుబాటులో ఉన్న పరిమిత స్థలాన్ని కూడా ఇతర అవసరాలకు, పార్కింగ్ కు వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడలకు దూరమవుతున్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై పర్యవేక్షణ ఏది?

ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు మంజూరు చేసే సమయంలో భవన భద్రత, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రతతో పాటు క్రీడా సదుపాయాల అంశాలను కూడా నిబంధనల ప్రకారం పరిశీలించాల్సిన అవసరం ఉంది. కేవలం విద్యార్థుల సంఖ్య, ఫీజుల వసూళ్లకే పరిమితం కాకుండా పాఠశాలల్లో వాస్తవంగా ఎలాంటి సదుపాయాలు ఉన్నాయో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలి. ఆటస్థలాలు లేని పాఠశాలలు నిబంధనలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ క్రీడా సదుపాయాలు కల్పిస్తున్నాయా లేదా అన్నది పరిశీలించాలి.

ప్రభుత్వ పాఠశాలల మైదానాల పరిరక్షణ అవసరం

ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఆటస్థలాలు ఆక్రమణలకు గురికాకుండా, ఇతర అవసరాలకు మళ్లించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. పాఠశాలల పరిధిలోని ఖాళీ స్థలాలను క్రీడా మైదానాలుగా అభివృద్ధి చేయాలి. అవసరమైన క్రీడా పరికరాలు అందించడంతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుల నియామకం, క్రీడా పోటీల నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలి. స్థానిక సంస్థలు, విద్యాశాఖ సమన్వయంతో విద్యార్థులకు అందుబాటులో ఉన్న క్రీడా వసతులను మెరుగుపరచాలి.

అధికారులు స్పందించాలి.. విద్యార్థులకు ఆటల హక్కు కల్పించాలి! సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం

విద్యార్థుల భవిష్యత్తు అంటే కేవలం పరీక్షల్లో సాధించే మార్కులు మాత్రమే కాదు. ఆరోగ్యవంతమైన శరీరం, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత, క్రీడాస్ఫూర్తి కూడా విద్యలో భాగమే. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు,సంబంధిత సంస్థలు పాఠశాలల మౌలిక సదుపాయాలపై సమగ్ర పరిశీలన చేపట్టాలి. ప్రైవేట్ పాఠశాలల్లో క్రీడా వసతులపై తనిఖీలు నిర్వహించాలి. ప్రభుత్వ పాఠశాలల ఆటస్థలాలను పరిరక్షించాలి. ప్రతి విద్యార్థికి ఆటలాడే అవకాశం కల్పించేలా కార్యాచరణ రూపొందించాలి.



ఆటలు లేకుంటే ఆరోగ్యంపై ప్రభావం – ప్రముఖ వైద్యులు డాక్టర్ రేగొండ రాజేష్



చిన్న వయసు నుంచే ఆటలకు దూరమవడం వల్ల పిల్లల్లో శారీరక చురుకుదనం తగ్గడం, ఊబకాయం, జీవనశైలి సంబంధిత ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉంది. అంతేకాకుండా మానసిక ఒత్తిడి, ఆత్మవిశ్వాస లోపం, సామాజిక సంబంధాల అభివృద్ధిలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఆటల ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, జట్టుగా పనిచేయడం, నాయకత్వ లక్షణాలు, గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం అలవడుతుంది. ఇవన్నీ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరం.చదువుతో పాటు ఆటలు.. ఆరోగ్యవంతమైన బాల్యం.. ఇదే నేటి విద్యావ్యవస్థ లక్ష్యం కావాలి. పాఠశాలల్లో ఆటస్థలాలు లేకపోతే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? అన్న ప్రశ్నకు సంబంధిత ఉన్నత విద్యాశాఖ, జిల్లా అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

ఆర్గనైజింగ్ కార్యదర్శులకు ఘన సన్మానం

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా పిఆర్‌టియు టిఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎన్నికైన ఆర్.మహేష్, ఎం.రాజశేఖర్, సీహెచ్.రాజేష్, పి.లింగ య్యలను జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అశో క్, ఉలిసే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిన్నయ్యలు శుక్రవారం శాలువాతో ఘనం గా సత్కరిం చి అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మండల అసోసియేట్ అధ్యక్ష లు తిరుపతి నాయక్, కార్యదర్శి రం జిత్, ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్, సరేందర్, తదితరులు పాల్గొన్నారు.

చందనోత్సవాలకు స్పీకర్, మంత్రులకు ఆహ్వానం

ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని ప్రసిద్ధ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న చంద నోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ అధికారులు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లను శుక్రవారం ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించా రు. ఈ సందర్భంగా ఆలయ ఈవో అంజ నరెడ్డి, హరిహరనాథ్, ప్రధాన అర్చకుడు మారుతి స్వామి వారికి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేశారు. అనంతరం స్వా మివారి శేషవస్త్రాలను అందించి ఆ హ్వా నించారు. అదేవిధంగా చందనోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ జగిత్యాల కలె క్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్ట ర్, ఆర్డీవో లకు సైతం ఆహ్వాన పత్రికలను అందజేసి నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూలులో అదేవిధంగా మండలంలోని వర్ష కోండ హైస్కూల్లో ముందస్తుగా బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఉ పాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించ గా, వారి ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకు న్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయు లు విద్యార్థులను అభినందిస్తూ,బాలల ది నో త్సవం వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వా సం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తు ందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హె చ్ఎంలు రాజన్న, బి.రాజేందర్, ఆయా పా ఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీ లు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్కూల్‌లో అంబరాన్నంటిన బాలల దినోత్సవ సంబరాలు

విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలు



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించు కుని జగిత్యాలలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శుక్ర వారం ముందస్తు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతి భను వెలికితీయడంతో పాటు నాయకత్వ లక్షణాలు, ఆత్మ విశ్వాసం పెంపొందించే లక్ష్యంతో పలు విద్యా, సాంస్కృ తిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వాల్ మ్యాగజైన్, ఆర్ట్ ఎగ్జిబిషన్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, గణితశాస్త్ర సృజనాత్మక కార్యకలా పాలు, విజ్ఞాన ప్రదర్శనల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. తమ ఆలోచనలకు సృజనాత్మక రూపమిస్తూ రూపొందించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ నృత్యరూపకాలు, సాంస్కృతిక కార్యక్ర మాలు, సందేశాత్మక నాటికలు వేడుకలకు మరింత కళను తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు రజితా రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా కళలు, సం స్కృతి, క్రీడలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బా ధ్యత వంటి అంశాల్లోనూ ప్రోత్సాహం అందిస్తూ వారి సర్వతో ముఖాభివృద్ధికి పాఠశాల కృషి చేస్తోందని తెలిపారు. ఆచర ణాత్మక అనుభవం, సృజనాత్మక ఆలోచనలు, నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడమే పాఠశాల ప్రధాన లక్ష్య మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల డైరెక్టర్ శ్రీధర్ రావు, హరిచరణ్, ప్రధానోపాధ్యాయురాలు రజితా రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొ న్నారు. విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనల తో బాలల దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

చెట్లను కాపాడండి.. ప్రాణాలను రక్షించండి

పర్యావరణ పరిరక్షణపై చిన్నారి సందేశం



ప్రజాపక్షం/కోరుట్ల : కోరుట్ల మండలం కల్లూర్ గ్రామంలోని అక్షర స్కూల్‌లో శుక్ర వారం నిర్వహించిన ఫ్యాన్సీ డ్రె స్ పోటీల్లో ఎల్‌కేజీ విద్యార్థి శికారి షణ్ముఖ ఋషి తన వి నూత్న వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలి చాడు.'సేవ్ ట్రీ.. సేవ్ లైఫ్' (చెట్లను కాపా డండి ప్రాణాలను రక్షిం చం డి) అనే నినాదంతో చెట్ల ఆకు లతో రూపొందించిన ప్ర త్యేక అలంకరణలో చిన్నారి అందరినీ ఆకట్టుకున్నాడు. చె ట్లను కాపాడండి.ప్రాణాలను రక్షించండి, చెట్లు పచ్చని బం గార ం, చెట్లను నరకవద్దు అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ పర్యావరణ పరిరక్షణ అవశ్యకతను చాటిచె ప్పా డు. చిన్న వయసులోనే ప్రకృతిపై ప్రేమ, ప ర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహనను చా టిచెప్పిన షణ్ముఖ ఋషి ప్రదర్శనను ఉ పాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : విద్యుత్ ఉప కేంద్రాల్లో మరమ్మతు పనుల నిర్వహణ కారణంగా ఈ నెల 14వ తేదీ శనివారం జగిత్యాల పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫ రాకు అంతరాయం కలగనుందని చెల్గల్ విద్యుత్ శాఖ సెక్షన్ సహాయక ఇంజనీర్ దొంతి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.33/11 కేవీ వాటర్ వర్క్స్ (రాజేశుని గుట్ట),అంతర్గాం విద్యుత్ ఉప కేంద్రాల్లో మరమ్మతుల నేప థ్యంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివే యనున్నట్లు పేర్కొన్నారు. ఈ అంతరాయం కారణంగా హస్నాబాద్, లింగంపేట, చెల్గల్ ఇండస్ట్రియల్ ఫీడర్ పరి ధితో పాటు అంతర్గాం, ఒడ్డర కాలనీ, అంబేరిపేట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. అదేవిధంగా 33/11 కేవీ టీఆర్ నగర్ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మ తుల కారణంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయం త్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయను న్నట్లు తెలిపారు. ఈ సమయంలో టీఆర్ నగర్, ధరూర్, నర్సింగాపూర్,వంజరిపల్లి గ్రామాల్లో విద్యుత్ అంతరాయ ం ఉంటుందని వారు వెల్లడించారు. కావున ఆయా ప్రాం తాల విద్యుత్ వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీ సుకుని, మరమ్మతు పనులకు సహకరించాలని స హాయక ఇంజనీర్ దొంతి శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.

నేటి పిల్లలే రేపటి దేశ భవిష్యత్తు



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం బిర్సాని గ్రామంలోని మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత తొలి ప్రధాని పండిట్ జవ హర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహిం చిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపా ధ్యాయుల వేషధారణలో ముస్తాబై తరగతులు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బాలబాలికలు రంగురం గుల వస్త్రాలు ధరించి వేడుకల్లో సందడి చేశారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు చిన్నారులతో ముచ్చటిస్తూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు క్రమశి క్షణ,పట్టుదల,ఆత్మవిశ్వాసంతో చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, వారి సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు ఆటపాటలు, సృజనాత్మక కార్యక్రమాలు ఎంతో అవసర మని వారు పేర్కొన్నారు.వేడుకల్లో పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,తదిత రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కస్తూరిబా పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ల వితరణ

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినుల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ బద్దం గోపి,ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్,సింగిల్ విండో చైర్మన్ జిల్లాల పవన్,రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి,జేడీ సుమన్,పడాల రాజేందర్, పొడేటి శేఖర్ కలిసి శుక్రవారంపాఠశాలకు వెళ్లిసీలింగ్ ఫ్యాన్లను అందిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, పాఠ శాలలో అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కాగా విద్యార్థినుల చదువుకు ఇబ్బందులు కలగకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలు పురు హర్షం వ్యక్తం చేశారు.

పరిశోధన గ్రంథం పలువురికి మార్గదర్శకం !!

ప్రజాపక్షం/రాయికల్ : విద్యాబోధనలో పాఠ్యాంశాలను కథలుగా మార్చి విద్యార్థులకు విసుగు లేకుండా చెప్పే అధ్యాపకులు డాక్టర్ ఆర్ ఇందిరా దేవి అని రాయికల్ పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు. ఇటీవల అధ్యాపకులు గా పదవీ విరమణ చేసిన డాక్టర్ ఆర్ ఇందిరా దేవి తన పరిశోధన గ్రంథం డాక్టర్ బి.వి.యన్.స్వామి రచ నలు పరిశీలన అందించిన సందర్భంగా ఆయన మాట్లా డుతూ,కథను శతక పద్యంతో జోడించి సాగే కొత్త ప్రక్రియలో కశప రాసిన డాక్టర్ బి.వి.ఎన్. స్వామితో జరిగిన సాహిత్య కథల చర్చతో వారి కథలను తీసుకొని నాగార్జున యూనివర్సిటీ ద్వారా డాక్టర్ బి.వి.ఎన్.స్వామి.రచనలు పరిశీలన అనే అంశంపై పి.హెచ్.డి సాధించి డాక్టర్ ఆర్ ఇందిరా దేవి ఘనత పొందారని అన్నారు. మాటల పొదుపరితనం,పొందిక, వర్ణనలు,జాతీయాలు, సామె తలు, యాస, భావం, వాస్తవికత కథలకు అందాన్ని చేకూర్చి పాఠ కులకు చదవాలనే ఆసక్తిని పెంపొదిస్తుందని,కొత్త ఆలోచనలు పంచుతుందని అన్నారు. పరిశోధనా గ్రంథం పలువురికి మార్గద ర్శకం అవుతుందని మహేశ్వర శర్మ ఆకాంక్షించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని,చిల్వాకోడూర్,లక్ష్మీపూర్ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం జన జాతీయ గౌరవ దివస్ (గిరిజన సాంస్కృతిక వార సత్వ దినోత్సవం) సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు మరియు వార సత్వ విశిష్టతను తల్లులకు,చిన్నారులకు వివరించారు. గిరిజన నాయకుల త్యాగాలను స్మరించుకుంటూ,మన సంస్కృతిని కాపాడు కోవాల్సిన అవసరాన్ని వక్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కె. విజయలక్ష్మి,ఎం. స్వప్న,ఆయమ్మ లు జి.లక్ష్మి,లక్ష్మక్క,గ్రామంలోని గర్భిణీ స్త్రీలు,బాలింతలు, తల్లులు, అంగన్వాడీ చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి కాలనీలో వైద్య శిబిరం నిర్వహణ

పర్యవేక్షించిన జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్

వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించాలని సూచన

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొల్లపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిప్యూటీ డీఎంహెచ్ఓ) డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరం నిర్వహణను స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.శ్రీనివాస్ కాలనీ వాసులకు వివిధ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో సరైన చికిత్స పొందడం ద్వారా ప్రాణాపాయ స్థితిని నివారించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన ప్రజలకు సూచిం చారు.అనంతరం వైద్య సిబ్బంది పలువురికి వైద్య పరీక్షలు నిర్వ హించి,అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఏఎంఓ సత్యనారాయణ,శ్రీధర్, ఇతర వైద్య సిబ్బంది, ఆశా కార్యక ర్తలు,తదితరులు పాల్గొన్నారు.



రైతుల హత్యలు.. ప్రభుత్వ హత్యలే

కవ్వంపల్లి అభివృద్ధిపై కాకుండా కమీషన్లపైనే శ్రద్ధ చూపిస్తున్నారంటూ విమర్శలు



ప్రజాపక్షం/గన్నేరువరం : పంట దిగుబడి రాక అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని రైతుల ఆత్మ హత్యలు ప్రభుత్వ హత్యలేనని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. ఇటీవల కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం పారువెల్లి గ్రామంలో పంట నష్టంతో అప్పుల బాధ తాళలేక మృతి చెందిన గంగు రాజయ్య కుటుంబాన్ని శుక్రవారం ఆయన పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాడు. అనంతరం గన్నేరువరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబం తీవ్ర విషాదంలో ఉంటే స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కనీసం పరామర్శించకపోవడం శోచనీయమన్నారు. ఎమ్మెల్యేకు కమీషన్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై కానీ ప్రజలపై కానీ లేదని మండిపడ్డారు. రైతు గంగు రాజయ్య కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్యే పీఏ మురళీధర్ రెడ్డి వేధింపులు తట్టుకోలేక గుండ్లపల్లి మాజీ సర్పంచ్ భర్త రాజేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే వారి కుటుంబాన్ని ఆదుకుంటానని చెప్పిన ఎమ్మెల్యే కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని మండిపడ్డారు. మిడ్ మానేరు నీటిని వరద కాలువల ద్వారా రైతులకు అందించి సాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అప్పుల బాధతో రైతులు ప్రాణాలు కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప వెంకన్న, నాయకులు పుల్లెల లక్ష్మణ్, మాజీ వైస్ ఎంపిపి న్యాత సుధాకర్, గూడెల్లి ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల ప్రభాకర్, అటికేం రవీందర్ గౌడ్, బోయిని కుమార్, సమ్మెట అనిల్, నూకల చింటూ,బోయిని బాలయ్య, రామంచ ఈదయ్య,బూర శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మోహన్‌కు సన్మానం



ప్రజాపక్షం/రామగిరి : రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా మల్యాల మోహన్ గౌడ్ శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించారు.ఈ సందర్భంగా కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,బీఆర్ఎస్ రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు శంకేషి రవిందర్ ఆధ్వర్యంలో మోహన్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆయన అందించిన సేవలను నాయకులు కొనియాడారు.సంఘం సభ్యులు ఆయనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,తనను గెలిపించిన ప్రతి ఒక్కరికీ చేదోడు వాదోడుగా ఉంటూ, వారి సంక్షేమం,అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాపురబోయిన భాస్కర్,బుద్దె ఉదయ్,బొంకురి పోశం, రేండ్ల కుమారస్వామి,జాపతి శేఖర్, దామెర శ్రీనివాస్,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరించిన ప్రణవ్

ప్రజాపక్షం/జమ్మికుంట : మున్సిపల్ పరిధిలోని శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయంలో వచ్చే నెల నుంచి జరిగే శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం జాతరకు సంబంధించిన పోస్టర్‌ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ ఆవిష్కరించారు. శుక్రవారం ఆయన శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయంలోని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వొడితెల ప్రణవ్ మాట్లాడుతూ ఎంతో మహిమ కలిగిన ఈ ఆలయంలో జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేయాలని కమిటీనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుబ్బ మల్లన్న కమిటీ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ పోటీలలో ప్రతిభ చూపిన పారమిత విద్యార్థులు

ప్రజాపక్షం/కొత్తపల్లి : కరీంనగర్‌లోని పారమిత ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ బాలబాలికల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా సమాఖ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14, అండర్17 బాల బాలికల బాక్సింగ్ క్రీడా పోటీలలో పారమిత పాఠశాల విద్యార్థులు 90, 60, 40 కేజీల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతకాలు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు పతకాలు సాధించిన విద్యార్థులతోపాటు బాక్సింగ్ కోచ్ ఎ.రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేశ్, రశ్మిత, అనూకర్ రావు, వినోద్ రావు, వియయ్ ప్రసాద్ రావు, హనుంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్త శ్రీనాథ్ లు విద్యార్థులను అభినందించారు.



శ్రీనివాస్‌నగర్‌లో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



ప్రజాపక్షం/మానకొండూర్ : మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది. వేద పండితులు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు పాడి పంటలతో, సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, దాతలు, యువకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ రేవల్లి రాజలింగం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఓదెలు యాదవ్, ఎరవేణి రామాంజనేయులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పురం శంకర్, ఉపాధ్యక్షుడు కూన చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి అనవేని కుమార్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కూన శంకర్, ఉపాధ్యక్షుడు కూన రమేశ్, ప్రధాన కార్యదర్శి అనవేని రాజు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రారంభానికి పరిమితమైన కొనుగోలు కేంద్రాలు

ప్రజాపక్షం/మానకొండూర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన 15 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయడం లేదని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్‌మిల్ అలాట్మెంట్ రాలేదనే సాకుతో రైతులను తిప్పి పంపిస్తున్నారని దీంతో రైతులు దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవాల్సిన దుస్థితి వస్తోందని మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణారావుతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభం కావడంతో రైతులకు వేరే గత్యంతరం లేకుండా పోయిందని అన్నారు. చేసేది లేక దళారులను ఆశ్రయించి మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, శాతరాజు యాదగిరి, రామంచ గోపాల్ రెడ్డి, పిట్టల మధు, పార్నంది కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

బాలలే రేపటి సమాజ నిర్మాతలు




చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ

ఐపిఎస్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : బాలలే రేపటి సమాజ నిర్మాతలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ అన్నారు. పట్టణంలోని స్వప్న కాలనీలో గల ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆటపాటలు, రంగవల్లులతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ బాలలే దేశానికి విలువైన సంపద అని, నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ, సృజనాత్మకత దాగి ఉంటాయని, వాటిని గుర్తించి ప్రోత్సహించినప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు.క్రమశిక్షణ, పట్టుదల,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఆటపాటలు, వివిధ కార్యక్రమాలతో సందడి చేశారు.రంగురంగుల రంగవల్లులు వేస్తూ తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు.చిన్నారుల కేరింతలు,ఉత్సాహంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.విద్యార్థుల ఆనందోత్సాహాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,సతీష్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామానికి చెందిన దోడ్ల ఓదమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శుక్రవారం పరామర్శించారు.ఓదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్,మాజీ సర్పంచ్ గాదం శ్రవంతి శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిత్తుల శ్రీనివాస్ తో పాటు పలువురు స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాపక్షం/ముత్తారం : రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య కుమార్తె సింధు నితిన్ ల నిశ్చితార్థ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం,ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్ల బాలాజీ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో శుక్రవారం నాగుల చవితి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో పుట్టల వద్దకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేసి, పాలు పోశారు. ముఖ్యంగా మండలంలోని మల్లన్న దేవాలయం ప్రాంగణంలో ఉన్న పుట్ట వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే ఓడేడ్ గ్రామంలోని కళాధర్ కాలనీలో గల నాగులమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు.ఈ వేడుకల్లో మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోనాపూర్‌కు వైకుంఠ రథం వితరణ

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మోర్తాడ్ ఉదయ్ నాన్న జ్ఞాపకార్థం సుమారు 3 లక్షల వ్యయంతో వైకుంఠ రథాన్ని తయారుచేయించి శుక్రవరం గ్రామపంచాయతీకి అందజేశారు. గ్రామంలో చనిపోతే స్మశాన వాటికకు తీసుకెళ్లటం ఇబ్బందిగా భావించి తమ వంతు సహకారమందజేయాలనే ఉద్దేశ్యంతో వైకుంఠ రథం తయారుచేయించి ఇచ్చినట్లు తెలిపారు. ఈ రథాన్ని గ్రామప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరికి వినియోగించుకునేలా అందుబాటులో ఉంచనున్నామన్నారు. ఉపసర్పంచ్ ఉదయ్‌ను గ్రామపెద్దలు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరున్‌రెడ్డి, వార్డు సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని శ్రీ విద్యసాయి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు బాలల దినోత్సవంపై వివరించారు. జవహర్ లాల్ నెహ్రూ గురించి వివరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలను అలరించాయి. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి, హెచ్‌ఎం ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు నవీన్, పవన్, ఆత్రీయ, శాలిని పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాపక్షం/మాక్లూర్ : మండలంలోని మాదాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 28.30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. గ్రామంలోని 33వ నెంబర్ రేషన్ షాపుపై పక్కా సమాచారం మేరకు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని మండల ఉపతహసీల్దార్ పద్మావతికి అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో సంబంధిత రేషన్ డీలర్‌పై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు.

చైన్‌స్నాచింగ్ కేసులో నిందితుని అరెస్ట్

ప్రజాపక్షం/నిజామాబాద్: ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడ్గు గ్రామంలో ఈనెల 7న మహిళ మెడలోంచి 3 తులాల చైన్ దొంగలించిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సిఐ రామన్, ఎస్సై సందీప్ తెలిపారు. శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా సీసీ కెమెరాలో పరిశీలించటంతో అనుమానాస్పదంగా వెళుతున్న వ్యక్తి సుద్దపల్లి రాజును పట్టుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని, నిందితుడి వద్ద నుంచి 3 తులాల బంగారు చైన్, రెడ్ కలర్ స్వెటర్, ఉపయోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సిబ్బంది గోవర్ధన్, అజయ్, వెంకటేష్‌లను ఏసీపీ బి.ప్రకాష్‌లను సిఐ రామన్ అభినందించారు.



విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల పాత్ర కీలకం

ప్రజాపక్షం/ఆర్మూర్: విద్యార్థుల విద్యాప్రగతి, వ్యక్తిత్వ వికాసంలోతల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ప్రముఖ మోటివేటర్ శ్రీహరి తిరునగరి, తల్లిదండ్రుల కోచ్ మహిపాల్ పేర్కొన్నారు. ఆర్మూర్‌లోని శ్రీ భాషిత పాఠశాలలో శుక్రవారం 'విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల పాత్ర' అనే అంశంపై తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీహరి తిరునగరి, మహిపాల్ ముఖ్య వక్తలుగా హాజరై తల్లిదండ్రులు పలు సూచనలు చేసి మాట్లాడారు. పిల్లల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, మానసిక ఆరోగ్యం, చదువుపై ఏకాగ్రత, పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావటం వంటి అంశాల్లో తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా కౌమార దశలోని పిల్లల భావోద్వేగాలను అర్థం చేసుకుంటూ వారితో స్నేహపూర్వకంగా మెలగాలని, ప్రతిరోజూ కొంత సమయం పిల్లల కోసం కేటాయించాలని సూచించారు. కుటుంబంలో సానుకూల వాతావరణం కల్పించటంతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని వివరించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ చదువుపై ఏకాగ్రత ఎందుకు తగ్గుతుంది ? అనే ప్రశ్నలతో వారిలో ఆలోచనా శక్తిని పెంపొందించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, నిరంతర



సాధనతో పాటు గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తల్లిదండ్రుల పర్యవేక్షణ, ప్రోత్సాహం, పాఠశాల యాజమాన్యంతో సహకారం తప్పనిసరని తెలిపారు. ఈ సదస్సులో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా అవగాహన కల్పించిన పాఠశాల యాజమాన్యాన్ని తల్లిదండ్రులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సర్ విజయవంతానికి తోడ్పాటునందించాలి : కలెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్: ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ తుదిదశకు చేరిందని, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో విజయవంతమయ్యేందుకు రాజకీయ పార్టీలు తోడ్పాటునందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఐడీఓసీలో శుక్రవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించి సర్‌లో భాగంగా చేపడుతున్న చర్యలు, తదుపరి కార్యాచరణపై వివరించారు. 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించటం జరుగుతుందని ఈనెల 30 న తుది ఓటర్ల జాబితా ప్రచురణ అవుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో అబ్సెంట్, షిఫ్ట్, డెత్, డూప్లికేషన్ కారణాలతో పేర్లను తొలగించబడిన వారికి ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం మరోమారు అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఎఎస్‌డిడి జాబితాలోని వారికి తాజాగా ఎన్యుమరేషన్ ఫారంతో పాటు అనేగ్జర్ బి, సిలను అందించటం జరుగుతుందన్నారు. అన్ని నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారిగా బిఎల్‌ఓలు ఇళ్లకు వెళ్లి వారికి అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఎక్కడైనా అర్హులైన వారి పేరు పొరపాటుగా తొలగించబడితే ఈ ప్రక్రియతో తుది జాబితాలో చేర్చటం జరుగుతుందన్నారు. ఆబ్సెంట్, షిఫ్ట్, డూప్లికేషన్ జాబితాలోని వారిని వ్యక్తిగతంగా ఎస్ఎంఎస్ లేదా వాట్సప్ ద్వారా సమాచారమందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ భుజంగరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు బాలరాజు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జీవితబీమా పథకంలో కుటుంబం వివరాలు నమోదు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/నిజామాబాద్: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవితబీమా భద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బంధీగా చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు, ఇతర ఉన్నతాధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ పథకం అమలు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వీసీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. తెలంగాణలోని ప్రతి కుటుంబానికి ఈ పథకంతో ప్రభుత్వం రూ.5 లక్షల జీవితబీమా భద్రత కల్పించనుందని తెలిపారు. 19న రాష్ట్ర వ్యాప్తంగా పథకం అమలులోకి వస్తుందని, దీనిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా రేషన్ కార్డుల ఆధారంగా



కూడా కుటుంబాల వివరాలు అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. వాటిని ఈ పథకం అమలులో వినియోగించుకోవాలని తెలిపారు.

ప్రతి గ్రామం, వార్డులో ప్రత్యేక నమోదు కేంద్రాలు : 19న జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో డివిజన్ వార్డు స్థాయిలో నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి పథకం సమాచారం చేరేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఒకరోజు ముందే ఈనెల 18న ప్రతి గ్రామంలో టాంటాం తో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.

సెంటర్లతనిఖీ

ప్రజాపక్షం/మాక్లూర్ : నందిపేట్‌లో అసిస్టెంట్ కలెక్టర్ సాయిసురేష్‌తో కలిసి నవిత ఆహార భద్రత అధికారి, నిజామాబాద్ సంయుక్త తనిఖీలు నిర్వహించారు. 6 ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను తనిఖీ చేశారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం, సింథటిక్ రంగుల వాడకం, మిగిలిపోయిన ఆహారాన్ని వాడటం, పరిశుభ్రత లోపం, లైసెన్స్ లేని 6 గురికి నోటీసులు జారీ చేసినట్లు, లోపాలు సరిచేసే వరకు వ్యాపారాన్ని మూసివేయాలని, సింథటిక రంగులు, మిగిలిపోయిన ఆహారం వాడరాదని, పరిశుభ్రత పాటించాలని ఆహార భద్రత అధికారి నవిత తెలిపారు.

దళితుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

ప్రజాపక్షం / మంచిర్యాల: దళిత హక్కుల పోరాట సమితి 20వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి దేవి పోచన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వార్షికోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా దేవి పోచన్న మాట్లాడుతూ నవంబర్ 29, 30 తేదీలలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 20వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2006 నవంబర్ 22న ఆవిర్భవించిన ఈ సంఘం రెండు దశాబ్దాలుగా దళితుల హక్కులు, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడుతోందని పేర్కొన్నారు.

ఎఐటియుసిలో చేరిన 70 మంది ఆర్‌టిసి ఔట్ సోర్సింగ్ కార్మికులు



ప్రజాపక్షం/మావల: ఆదిలాబాద్ భుక్తాపూర్‌లోని ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో శుక్రవారం 70 మంది టీజీఎస్ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఏఐటీయూసీ ఎంప్లాయీస్ యూనియన్‌లో చేరారు. రీజినల్ కార్యదర్శి అభిద్ పాషా, డిపో కార్యదర్శి ఎస్.కె. నజీమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. విలాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవేందర్ కార్మికులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రు. 26వేల కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సతీష్, రజనీకాంత్, అలీం, ఇమ్రాన్‌ఖాన్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రజాపక్షం/మావల: విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సెయింట్ జోసెఫ్స్ కాన్వెంట్ హైస్కూల్ 'ప్రహరి క్లబ్' పిలుపునిచ్చింది. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ కూడళ్లలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెడు వ్యవసనాలకు ఆకర్షితులు కాకుండా లక్ష్యసాధనపై దృష్టి సారించాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/మావల: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పరిరక్షించి పెండింగ్ క్లెయిమ్‌లు, బీమా చెల్లింపులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం లేబర్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు. 50 ఏళ్లు దాటిన కార్మికులకు పెన్షన్, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజంగుల రాజు, అధ్యక్ష కార్యదర్శులు మగిడి అజయ్, సాపాటి కుమారస్వామి, బదర్ చౌష్, మహేందర్, సాయన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు. కార్మికులు హక్కుల సాధన కోసం ప్రతిజ్ఞ చేశారు.

బాలల హక్కులు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

డిఎల్ఎస్ఏ కార్యదర్శి బి.హెస్సేన్

ప్రజాపక్షం/మావల: బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మావల కేజీబీవీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి బి. హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని బాలల హక్కులు, పోక్సో చట్టం, బాల్యవివాహాల నిషేదం, రక్షణ చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సమస్యలపై భయపడకుండా ధైర్యంగా స్పందించాలని సూచించారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ అశోక్, చంద్రకాంత్ చౌదరి, ఉమేష్ ధోలే, ప్రత్యేక అధికారి సువర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/బాల్కొండ : మండలంలోని శ్రీ భాష్యం పాఠశాలలో చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ భూసరత్నాకర్, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై అధికారుల సమీక్ష

ప్రజాపక్షం / మందమర్రిः మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులు సమగ్ర సమీక్ష నిర్వహించారు. గురువారం మందమర్రి ఎంపిడిఒ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, ఎంపిడిఒ రాజేశ్వర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక సదుపాయాల కల్పనపై సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి ఎదురవుతున్న స్థానిక సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యాయామంతో మధుమేహానికి అడ్డుకట్ట

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ः ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆర్కె 8 డిస్పెన్సరీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మధుమేహ నివారణపై వైద్యులు రూపొందించిన అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు. వైద్యులు రూపొందించిన అవగాహన కరపత్రాల్లోని సూచనలను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాటించి మధుమేహం నుంచి విముక్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివై సిఎంఒ డాక్టర్ రమేష్ బాబు, వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల మంజూరుపై కాంగ్రెస్ శ్రేణుల హర్షం

ప్రజాపక్షం / పెంచికల్ పేట్ः అర్హులైన పేదలకు చేయూత పథకం ద్వారా నూతన పింఛన్ల మంజూరు పత్రాలు అందించడంపై పెంచికల్ పేట్ మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. శుక్రవారం పెంచికల్ పేట్ మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పింఛన్ల పంపిణీతో నిరుపేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులకు ఆర్థిక భరోసా లభించిందని పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు సముద్రాల రాజన్న, ఉపాధ్యక్షులు చంద్రకాంత్, పెంచికల్ పేట్ సర్పంచ్ షేక్ ఉస్మాన్, ఎలకపల్లి సర్పంచ్ రాంచందర్, అగర్ గూడ సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి రాజు, కమర్గం సర్పంచ్ సులోచన భాస్కర్ గౌడ్, చెడువాయి సర్పంచ్ చౌదరి శ్రీనివాస్, పోతేపల్లి మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి, మాజీ ఎంపిటిసి దూగుంట రాజన్న, నాయకులు రాచకొండ కృష్ణ, సంతోష్, రమేష్, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రబీ, విద్య, భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాపక్షం / నస్పూర్ः రాబోయే రబీ సీజన్ ప్రణాళిక, విద్య, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌కు ముందస్తు చర్యలు చేపట్టాలని, సూక్ష్మ సేద్యం, ఉద్యానవన శాఖల సమన్వయంతో రైతులకు సాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. రైతు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, పంటల వైవిధ్యీకరణ, కూరగాయల సాగు విస్తీర్ణం పెంపు, రాయితీ విత్తనాల పంపిణీపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరుకు అనుగుణంగా విద్యార్థుల హాజరు పెరిగేలా చూడాలని, డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగాన్ని పెంచాలని పేర్కొన్నారు. కలెక్టర్లు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి మౌలిక సదుపాయాలు, విద్యాబోధనను పరిశీలించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో సీట్ల భర్తీ, ఎఫ్‌ఆర్‌ఎస్ విధానంపై దృష్టి సారించాలని ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటిస్తూ యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన భూయజమానులకు త్వరితగతిన పరిహారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారుల సమన్వయంతో రబీ ప్రణాళిక, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలను పర్యవేక్షిస్తూ నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమీక్షలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైతులను ఆరుతడి పంటల వైపు ప్రోత్సహించాలి

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ः ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులను వరికి బదులు ఆరుతడి పంటల సాగు వైపు మళ్లించేందుకు రబీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సచివాలయం నుంచి కార్యదర్శులతో కలిసి కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగునీటి లభ్యత, విద్యుత్ డిమాండ్ దృష్ట్యా ఆరుతడి పంటలు, పండ్లతోటలు, ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చూడాలని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల భూసేకరణ వేగవంతం చేసి అర్హులకు పరిహారం అందించాలని, విబిజి రామ్ జి పథకం కింద కూలీలకు 125 రోజుల పని దినాలు కల్పించాలని ఆదేశించారు. ఆసిఫాబాద్ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి హాజరయ్యారు. రబీలో ఆరుతడి పంటల సాగుకు కార్యాచరణ రూపొందిస్తామని, పాఠశాలల హాజరు, భూసేకరణ, విబిజి రామ్ జి పథకం కింద పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా మాధ్యమిక విద్యాధికారి కళ్యాణి పాల్గొన్నారు.

బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం / మందమర్రిः నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులకు మద్యం విక్రయించే వైన్ షాపుల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మందమర్రి పట్టణ సిఐ రమేష్, ఎస్ఐ నరేష్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని నాలుగు బెల్ట్ షాపులపై పోలీసులు మెరుపు దాడి చేసి రూ.75,620 విలువైన 101.5 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాడుల సమాచారంతో మరికొందరు బెల్ట్ షాపుల నిర్వాహకులు దుకాణాలకు తాళాలు వేసి పరారయ్యారని, త్వరలోనే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్వాధీనం చేసుకున్న బాటిళ్లపై ఉన్న క్యుఆర్ కోడ్, స్టాంపుల ఆధారంగా మద్యం సరఫరా చేసిన వైన్ షాపులను గుర్తిస్తామని, ఇప్పటికే ఆ బాటిళ్లను ఎక్సైజ్ అధికారులకు అప్పగించామని తెలిపారు. గురువారం పట్టణంలో కుర్చీ విషయంలో జరిగిన గొడవలో పబ్లిక్ న్యూసెన్స్ సృష్టించిన ఆరుగురిలో ఒకరు మైనర్ కావడంతో, మిగిలిన ఐదుగురిపై కేసులు



నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. అక్రమ మద్యం విక్రయాలు, గొడవలపై సమాచారం అందించేందుకు డయల్ 100తో పాటు ఎస్ఐ నంబర్ 8712656570, పోలీస్ అధికారి నంబర్ 8712656569 లను అందుబాటులో ఉంచామన్నారు. యువత, మైనర్లు ఆన్ లైన్ గేమింగ్, మద్యం, గంజాయి వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు గమనించాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని స్వచ్ఛందంగా తమ దృష్టికి తీసుకొస్తే వైద్య పరీక్షలు నిర్వహించి 15 రోజుల ప్రత్యేక చికిత్స ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు.

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ः నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీరాంపూర్ సింగరేణి పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు నెహ్రూ జీవిత విశేషాలు, బాలల దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధనకు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. బాలల దినోత్సవ సందేశమైన మై డే.. మై రైట్స్.. మై ఫ్యూచర్ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ వైద్యులు, పోలీసు, రైతు, స్పైడర్ మ్యాన్ వేషధారణలతో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

15న బిర్సా ముండా జయంతి వేడుకలు

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ः ఈ నెల 15వ తేదీ ఆదివారం నిర్వహించనున్న భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి, జన జాతీయ గౌరవ దివస్ వేడుకలను విజయవంతం చేయాలని కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఆదివాసీ విప్లవ వీరుడు బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసీ గిరిజనుల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చరిత్రను భావితరాలకు తెలియజేయడంతో పాటు గిరిజన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

ప్రజాపక్షం / కాగజ్ నగర్ రూరల్ः రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గ భవాని సూచించారు. శుక్రవారం కాగజ్ నగర్ మండలం సర్సాల గ్రామ శివారులోని పంట పొలాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా దుర్గ భవాని మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ఈసారి వర్షాలు తక్కువగా ఉన్నాయని, అందువల్ల రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు వేయాలని పేర్కొన్నారు. పెసర, మినుము, శనగ, జొన్న, మొక్కజొన్న, నువ్వులు తదితర పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్సాల గ్రామ సర్పంచ్ కొండగుర్ల ప్రకాష్, రైతు పుల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో గౌరీ గ్రామస్తుల చేరిక

ప్రజాపక్షం / జైనూర్ः రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జైనూర్ మండలం గౌరీ గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ రషీద్ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సమక్షంలో వీరు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా గ్రామ సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా, ఆత్రం సుగుణక్క వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. డిసిసి ఉపాధ్యక్షుడు కట్కార్ భీంరావు, మాజీ ఎంపిటిసి సిడాం తిరుపతి, గౌరీ సర్పంచ్ ఆత్రం అయ్యుబాయిభుజంగరావు, యూత్ ప్రెసిడెంట్ సిడాం జ్యోతిరామ్, యువకులు పాల్గొన్నారు.

ఆర్థిక క్రమశిక్షణతోనే భవిష్యత్తుకు భరోసా

ప్రజాపక్షం / కౌటాలः విద్యార్థులు చిన్నప్పటి నుంచే పొదుపు అలవాటు చేసుకొని ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మణిదీప్ సూచించారు. శుక్రవారం కౌటాల శాఖ కార్యాలయంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మణిదీప్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాల నిర్వహణ, డిజిటల్ లావాదేవీలు, ఆన్ లైన్ మోసాల నివారణ, బ్యాంకింగ్ సేవల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ చరణ్, ఫీల్డ్ ఆఫీసర్లు వాసు, సంపత్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల సందడితో కళకళలాడిన కళ్యాణిఖని పాఠశాల

ప్రజాపక్షం / మందమర్రిः మందమర్రిలోని కళ్యాణిఖని సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హైస్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో అలరించి తమ కళానైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తుకు పునాదులని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ కు నగర బహిష్కరణ నోటీసు

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ः వరుస నేరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న యువకుడికి రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నగర బహిష్కరణ నోటీసు జారీ చేసినట్లు శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ ఆకుల అశోక్ తెలిపారు. శుక్రవారం ఆయన వివరాలు వెల్లడిస్తూ మంచిర్యాల డిసిపి, ఎసిపి ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ అరుణక్క నగర్ కు చెందిన జలంపల్లి సందీప్ (20)పై ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. 2023 నుంచి 2026 వరకు పలుమార్లు నేర, రౌడీ కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు తెలిపారు. 2026లో వరుసగా మూడు నేరాలకు పాల్పడటంతో పాటు రౌడీషీట్ ఉన్నప్పటికీ ప్రవర్తన మార్చుకోకుండా గొడవలు, అల్లర్లకు పాల్పడుతున్నాడని వివరించారు. సాధారణ ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ముప్పు వాటిల్లే అవకాశం ఉండటంతో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నగర బహిష్కరణ నోటీసు జారీ చేసినట్లు ఇన్ స్పెక్టర్ తెలిపారు.



ఘనంగా బాలల దినోత్సవం

**ప్రజాపక్షం /చందుర్తి ఃఃః

పంచాయతీల చేతికి ఆర్థిక అధికారం.. పెరగనున్న బాధ్యత!

ప్రజాపక్షం/నిర్మల్ ః గ్రామ పంచాయతీల ఆర్థిక వ్యవహారాల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. గ్రామాల నుంచి ఇంటి పన్నులు, ఇతర రుసుముల రూపంలో వసూలయ్యే సొంత ఆదాయాన్ని ఇకపై నేరుగా గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకునే అవకాశం కల్పించింది. ఇప్పటివరకు పంచాయతీల సొంత ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానా ద్వారా నిర్వహించే విధానంలో మార్పులు తీసుకురావడంతో గ్రామ పాలనలో కొత్త పరిణామం చోటుచేసుకోనుంది. ఈ నిర్ణయంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ పెరగడంతో పాటు నిధుల వినియోగంలో బాధ్యత కూడా పెరగనుంది.

సొంత ఆదాయంపై పంచాయతీలకు అధికారం..ః గ్రామ పంచాయతీలకు ఇంటి పన్నులు, నీటి పన్నులు, వివిధ రుసుముల రూపంలో ఆదాయం సమకూరుతుంది. ఇప్పటివరకు ఈ ఆదాయాన్ని వినియోగించుకునేందుకు పలు ఆర్థిక ప్రక్రియలను అనుసరించాల్సి వచ్చేది. తాజా మార్పులతో పంచాయతీలు తమ సొంత ఆదాయాన్ని నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకొని, గ్రామ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునే వెసులుబాటు కలగనుంది. దీనివల్ల చిన్నచిన్న అభివృద్ధి పనులకు నిధుల వినియోగం సులభతరం కానుంది.

ఈ నెల 20 నుంచి కొత్త విధానం..ః గ్రామ పంచాయతీలకు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాల ఏర్పాటు ప్రక్రియను ఈ నెల 20వ తేదీ నుంచి చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల నుంచి వసూలయ్యే పన్నులు, రుసుములు నేరుగా పంచాయతీల ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోనున్నారు. దీనివల్ల పంచాయతీల ఆర్థిక లావాదేవీల నిర్వహణలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను సకాలంలో వినియోగించుకునేందుకు అవకాశం ఏర్పడనుంది.

ఇక బిల్లుల లెక్కలు పక్కాగా ఉండాల్సిందే..ః పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించడంతో పాటు నిధుల వినియోగంపై బాధ్యత కూడా పెరుగుతుంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, మురుగునీటి కాలువలు, ఇతర అభివృద్ధి పనులకు ఖర్చు చేసే ప్రతి రూపాయికి లెక్కలు ఉండాల్సి ఉంటుంది. పనుల నిర్వహణ, కొనుగోళ్లు, చెల్లింపులు, బిల్లుల విషయంలో నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. నిధుల దుర్వినియోగానికి అవకాశం లేకుండా ఆర్థిక లావాదేవీలపై పర్యవేక్షణ అవసరం కానుంది.

ఆదాయం పెంచుకోవాల్సిన బాధ్యత కూడా..ః కొన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నులు, ఇతర రుసుముల వసూళ్లు ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. పన్నుల బకాయిలు పేరుకుపోవడంతో గ్రామ అభివృద్ధికి అవసరమైన ఆదాయం సమకూరడం లేదు. కొత్త విధానంలో పంచాయతీలు తమ ఆదాయ వనరులను గుర్తించి పన్నుల వసూళ్లను క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునే దిశగా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది.

సర్పంచ్‌లు, కార్యదర్శులకు పెరిగిన బాధ్యత..ః గ్రామ పంచాయతీల ఆర్థిక వ్యవహారాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం కానుంది. బ్యాంకు ఖాతాల్లో జమయ్యే నిధులు, వాటి ఖర్చులు, అభివృద్ధి పనుల బిల్లులు, చెల్లింపుల వివరాలను పక్కాగా నమోదు చేయాల్సి ఉంటుంది. నిధులు ఏ పనికి ఎంత ఖర్చు చేశారనే వివరాలు పారదర్శకంగా ఉండాలి. గ్రామ సభల్లో ప్రజలకు ఆదాయ, వ్యయాల వివరాలను తెలియజేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది.



ఆర్థిక స్వేచ్ఛతో పాటు జవాబుదారీతనం అవసరం..ః గ్రామ పంచాయతీలకు సొంత ఆదాయంపై అధికారం కల్పించడం గ్రామ స్వపరిపాలనకు ఉపయోగకరమైన పరిణామం. అయితే ఆర్థిక స్వేచ్ఛ పేరుతో నిధుల వినియోగంలో నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదు. గ్రామ అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజాధనాన్ని సద్వినియోగం చేయాలి. ప్రభుత్వ పర్యవేక్షణ, ప్రజల భాగస్వామ్యం, పంచాయతీ పాలకవర్గాల బాధ్యతాయుతమైన పనితీరు కలిసివస్తేనే ఈ విధానం ఆశించిన ఫలితాలను ఇస్తుంది. గ్రామాల అభివృద్ధికి కొత్త ఆర్థిక విధానం ఎంతవరకు దోహదపడుతుందో రానున్న రోజుల్లో తేలనుంది.

యాకర్‌పల్లి వద్ద స్వర్ణ నదిపై తక్కువ ఎత్తు కాజ్‌వే నిర్మించాలి

మంత్రి ఉత్తమ్ కు శ్రీహరి రావు వినతి



ప్రజాపక్షం/సారంగాపూర్ ః మండలంలోని, యాకర్ పల్లి గ్రామం వద్ద స్వర్ణ నదిపై తక్కువ ఎత్తు కాజ్‌వే నిర్మించాలని కోరుతూ నిర్మల్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కూచాడి శ్రీహరి రావు రాష్ట్ర ఇరిగేషన్, ఫుడ్ & సివిల్ సప్లైస్ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.యాకర్ పల్లి రైతులకు నదికి ఇరువైపులా పొలాలు ఉన్నాయని,జూలై నుండి అక్టోబర్ వరకు వానాకాలం పంటలకు కీలక సమయంలో నదిలో నీరు ఉండటంతో కుడి ఒడ్డున ఉన్న పొలాలకు వెళ్ళలేకపోతున్నారని తెలిపారు.వినతి పత్రాన్ని సావధానంగా విన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి,సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శ్రీహరి రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ ఉమ మహేష్ రావు,వడ్లకొండ నవీన్,సాయన్న, పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజా పక్షం/ఖానాపూర్ ః భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవాన్ని మండలంలోని విజేత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచరులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు ప్రముఖుల వేషధారణలతో అందరినీ అలరించారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ చెప్పిన వ్యాఖ్యలను పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ విద్యార్థులకు గుర్తు చేశారు. చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ కృష్ణవేణి,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాల యాత్రకు ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు

నవంబర్ 20, 23, 30 తేదీల్లో ప్రత్యేక పర్యటనలు

డిపో మేనేజర్ పండరి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ః కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నిర్మల్ ఆర్టీసీ డిపో నుంచి వివిధ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే. పండరి తెలిపారు.భక్తుల సౌకర్యార్థం రెండు రోజుల నుంచి ఐదు రోజుల వరకు వివిధ యాత్రలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ నెల 20వ తేదీన బీదర్ లోని ఝర నరసింహస్వామి ఆలయం,గాణగాపూర్ దత్తాత్రేయ ఆలయం,తుల్జాభవాని ఆలయాలను సందర్శించేలా రెండు రోజుల యాత్ర ఏర్పాటు చేశారు.ఈ యాత్రకు ఒక్కొక్కరికి రూ.2,430 ఛార్జీగా నిర్ణయించారు.అదేవిధంగా నవంబర్ 23వ తేదీన అరుణాచలం,కాణిపాకం,కంచీపురం, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలను సందర్శించేలా ఐదు రోజుల యాత్ర నిర్వహించనున్నారు.ఈ యాత్రకు ఒక్కొక్కరికి రూ.5,220 ఛార్జీ ఉంటుందని తెలిపారు.నవంబర్ 30వ తేదీన సోమనాథ్,ద్వారక తదితర పుణ్యక్షేత్రాలను కలుపుతూ ఆరు జ్యోతిర్లింగాలు, 14 పుణ్యక్షేత్రాల మహాయాత్రను ఏర్పాటు చేశారు. ఈ యాత్రలో అవుందా నాగనాథ్, భద్ర మారుతి, ఘృష్ణేశ్వర్ జ్యోతిర్లింగం, ఎల్లోరా, శని శింగణాపూర్,షిర్డీ,నాసిక్,త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం,నిష్కలంక మహాదేవ్,సోమనాథ్ జ్యోతిర్లింగం,ద్వారక శ్రీకృష్ణుడి ఆలయం,నాగేశ్వర్ జ్యోతిర్లింగం,ఉజ్జయిని,ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగం తదితర పుణ్యక్షేత్రాలను సందర్శించే అవకాశం కల్పించనున్నారు. ఈ యాత్రకు ఒక్కొక్కరికి రూ.8,640 ఛార్జీగా నిర్ణయించారు.భక్తులు,ప్రయాణికుల అభిరుచికి అనుగుణంగా వారు కోరిన ఇతర పుణ్యక్షేత్రాలకు కూడా ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉందని డిపో మేనేజర్ తెలిపారు.భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ముందస్తుగా రిజర్వేషన్లు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలు,రిజర్వేషన్ల కోసం 9959226003, 9440018549 నంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ కే.పండరి సూచించారు.

శబరిమల అయ్యప్ప భక్తులకు నిర్మల్ నుంచి అన్నదానం

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ః శబరిమల అయ్యప్ప స్వాముల సేవలో నిర్మల్ భక్తులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. కేరళలోని శబరిమల సమీప నారాయణతోడ్ గ్రామంలో రెండు నెలల పాటు నిర్వహించనున్న ఉచిత అన్నదాన కార్యక్రమానికి అవసరమైన కిరాణా ముడి సరుకులను నిర్మల్ నుంచి పంపించారు.అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో భక్తులు అందజేసిన సరుకులతో కూడిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా అయ్యప్ప స్వాముల సేవలో భాగంగా రెండు నెలల పాటు కొనసాగే అన్నదాన కార్యక్రమానికి నిర్మల్ శాఖ తరఫున సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప సన్నిధికి సమీపంలోని నారాయణ తోడ్ గ్రామంలో ప్రతిరోజూ భక్తులకు ఉచితంగా అన్నదానం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అయ్యప్ప మాలధారణ చేసి శబరిమల యాత్రకు వచ్చే స్వాములు ఈ ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.భక్తుల సహకారంతో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కనపర్తి విష్ణేష్,జాప ప్రకాష్, సాదం ఆనంద్,మందాజి మారుతి, జ్యోతి ర్మయి,ముద్రకోలా శ్రీనివాస్,బద్రి శ్రీనివాస్,నాయకులు మేదారం ప్రదీప్,ఒడిస్సాల అర్జున్,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలి

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఉత్తర్వులు అమలు చేయాలి

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ ః వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే, ఐజేయూ)నిర్మల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా జారీ చేసిన ఆదేశాలను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత ఉత్తర్వులను వెంటనే అమలు చేసి జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. ఈ విషయంలో మరోసారి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.విద్యాహక్కు చట్టం అమలు చేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నాయని ప్రశ్నించారు.ప్రభుత్వ ఆదేశాలను గౌరవించి జర్నలిస్టుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించారు.అలాగే ఈ నెల 25వ తేదీన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నిర్మల్ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు గాండ్ల రాజశేఖర్, జిల్లా కోశాధికారి వీ.ప్రశాంత్, సామాజిక మాధ్యమాల విభాగం కన్వీనర్ యోగేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, వేణుగోపాల్, తక్కల రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి హనుమాన్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిన్పల్లి రవి,పూర్ణ చంద్, షిండే మహేష్, డీఎస్ మధు,ప్రసాద్,వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ః జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రహదారి ప్రమాదాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు సంబంధిత అధికారులంతా కలిసి పని చేయాలన్నారు. బ్లాక్ స్పాట్ లు గుర్తించి, ఆ ప్రదేశాల్లో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. వేగ నియంత్రణలు, సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. రహదారుల వెంబడి అక్రమంగా వాహనాలు నిలిపితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్లపై పశువులు సంచరించకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పశువులు రోడ్లపైకి వదిలే యజమానులకు జరిమానాలు విధించాలని పేర్కొన్నారు. అవసరమైతే పశువులను స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు.రోడ్ల వెంబడి ఆక్రమణలు తొలగించాలని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదాలను పూర్తి స్థాయిలో నిర్మూలించాలన్నారు.ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణకు తమ శాఖ పరిధిలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీలు నిర్వహించి,డ్రంక్ అండ్ డ్రైవ్,లైసెన్స్,హెల్మెట్ లేని డ్రైవింగ్ చేసే వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. రహదారి భద్రతపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో రహదారి ప్రమాదాల నియంత్రణకు చేపట్టే కార్యక్రమాలన్నింటికీ పోలీసు శాఖ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఎస్పీ శ్రీనివాస్,డిఎంహెచ్ఓ రాజేందర్,ఈఈ ఆర్ అండ్ బి సుభాష్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.